# గీత

సి.హెచ్. శ్రీనివాసమూర్తి



రోడ్డుమీద ఒంటరిగా నడుస్తోంది గీత.

క్లాసు నుండి బయటికి రాగానే తలా ఒక దారయ్యారు స్నేహితురాళ్లంతా. ఆకాశంలోని మేఘాలు అస్తవ్యస్తంగా పరుగులు పెడుతున్నాయి. 'ఇప్పుడో, ఇంకాసేపటికో' అనేలా ఉంది వాతావరణం. పైలట్ లాగా, వర్షాగమన సూచనగా వీచే గాలి బలంగా శరీరాన్ని తాకుతోంది. స్వాగతిస్తున్న చిన్న, పెద్ద వృక్షాలు సంతోషంగా తలలు ఊపుతున్నాయి.

గీతకు మాత్రం మనసులో ఇబ్బందిగా ఉంది.

వర్షం వస్తే తలదాచుకోటానికి దిరదాపుల్లో ఇళ్లు లేవు. ఒకటీ అరా ఆటోలు వచ్చినా ఖాళీగా లేవు. చెట్లక్రింద తలదాచుకుందామన్నా, తడవక తప్పేలాలేదు. ఆలోపే తడవటం ఖాయం. తడిసిన శరీరంతో నలుగురిముందు నడవటం ఎంత ఇబ్బందిగా ఉంటుంది? వచ్చేముందు గొడుగు తెచ్చుకొంటే బాగుండేది. కాని తనకేం తెలుసు? అనుకోకుండా ఈ వాన మొదలవుతుందని? ప్రైవేటుక్లాసు పుణ్యంవల్ల గానీ, లేకపోతే తనీపాటికే ఇల్లు చేరిఉండేదే. ఎదురుచూసి, చూసి అమ్మ వెళ్లిపోయి ఉంటుంది.

ఆలోచనల్లో ఉండగానే వర్షం రానేవచ్చింది. అప్రయత్నంగా పుస్తకాల దొంతరను గుండెకు హత్తుకుంటూ మొదటగా కనిపించిన చెట్టుక్రిందికి పరుగుతీసింది. చెట్టు మొదలుచుట్టూ పొడిగా ఉన్నా ఆకుల మధ్యనుండి రాలుతున్న చినుకులు ఆమెను వదలటంలేదు. మొదటిసారిగా ప్రైవేట్‌క్లాసును కసిగా తిట్టుకుంది. చేయగలిగిందేమీలేక నిస్సహాయంగా అలా నిలబడిపోయింది.

అంతలో నీలిరంగు ఫియట్ కారొకటి ఆమె నిల్చున్న చెట్టుముందు రోడ్‌మీద ఆగింది. డోర్ గ్లాసును క్రిందికి దించి, ఎవరో తనను ఎక్కమన్నట్లు పిలిచారు. గీత క్షణకాలం విస్తుపోయింది. స్టీరింగ్ ముందు సుమారు పాతిక సంవత్సరాల నవయువకుడు కూర్చుని ఉన్నాడు. ఇదివరకు ఎప్పుడూ ఎక్కడా చూసిన మొఖంలా లేదు. ముక్కు మొఖం తెలియని వ్యక్తి పిలిచి కారెక్కమంటే అది ఏ పరిణామాలకు దారితీస్తుందో? మనిషి చూస్తే చాలా హుందాగా ఉన్నాడు. గోధుమమేని ఛాయ. క్రీంకలర్ షర్ట్‌మీద టై వేలాడుతోంది. చూడటానికి ఎవరో ఎగ్జిక్యూటివ్‌లా ఉన్నాడు.

గీత కొంచెంసేపు తటపటాయించింది.

"భయం లేదు రండి. నేను మిమ్ములను క్షేమంగా దిగబెడ్తాను" అన్నాడు చక్కని ఇంగ్లీషులో. ఆ కంఠంలో మర్యాద, మన్నన తప్ప మరేమీ లేనట్లు అనిపించింది గీతకు.

రెండు ఆలోచనల మధ్య సతమతమవుతున్న ఆమెను మరింత ఆశ్చర్యానికి లోనుచేస్తూ "ప్లీజ్, కమాన్ గీతాజీ. యు నీడ్ నాట్ హెజిటేట్" అంటూ కారు తలుపు తీశాడు.

తనపేరు అతనికెలా తెలుసా? అని ఆశ్చర్యంగా చూసింది. అదే అడుగుదామనుకున్నా నోరు పెగల్లేదు.

ఆమె కాళ్లు అప్రయత్నంగానే ముందుకు కదిలాయి. కారెక్కి వొద్దికగా వొదిగి కూర్చుంది బెరుకు బెరుకుగా.

"తలుపు సరిగా వేయండి" అన్నాడు. డోర్ మరోసారి తెరిచి, సరిగా వేసింది. కారు కదిలింది.

కూర్చున్నదన్న మాటేగాని గుండెమాత్రం వేగం హెచ్చింది. సినిమాల్లో చూసిన దృశ్యాలు, పేపర్లల్లో చదివిన వార్తలు మనసులో మెదిలి, ఆమెను కొద్దిగా సంశయానికి లోను చేశాయి. అయినా పగలు, అందునా జనసమ్మర్ధం ఉన్న చోట భయపడాల్సిన అవసరంలేదని తనకు తనే సమర్థించుకుంది. ఆ మాత్రం ధైర్యం లేకపోతే ఎలా? అని తనకుతానే ధైర్యం చెప్పుకుంది. వద్దనుకుంటూనే ఓమారు వోరకంట చూసింది పక్కనున్న వ్యక్తిని. తన మానసికస్థితితో ఎలాంటి సంబంధం లేనట్లు, దృష్టి సూటిగా ముందుకు నిల్పి డ్రైవ్ చేస్తున్నాడు. సినిమాల్లో చూపించే వంకరచూపులు, ఆకలిచిహ్నాలు ఏమీ కన్పించలేదు. పదహారణాలా జంటిల్మన్‌లా ఉన్నాడు. ఆమెకు తెలియకుండా అంతరాంతరాల్లో ఎక్కడో అహం దెబ్బతినింది, పక్కనున్న అందమైన అమ్మాయివైపు చూపైనా ప్రసరించనందుకు క్షణకాలం తన అందంమీద అనుమానం వచ్చింది. అనుమానం గొంతును అహం తృటిలో నులిమింది.

"ఏం చదువుతున్నారు?" చూపు మరల్చకుండానే అడిగాడు. ఒకమారు క్రీగంట చూసింది, కనీసం పలకరించే సమయంలోనైనా తనవేపు చూశాడో లేదోనని. పక్కన ఒక మనిషిఉన్న ధ్యాసైనా లేనట్లుండతని వాలకం.



ఓ ప్రేమికుల జంట పార్కులో మాట్లాడుకుంటున్నారు.
రాధా.. మీ ఫ్రెండు రాణీ చాలా మంచిది కదూ అడిగాడు గోపి.
ఒక్కమంచితనమేమిటీ అందం చదువు డబ్బూ అన్నీ ఉన్నాయి అంది రాధ.
అయితే నన్ను మర్చిపో రాధా నేనామెను పెళ్ళి చేసుకుంటాను.

అందునా ఒక అందమైన, పరువంలో ఉన్న, కొద్దిగా తడిసిన దుస్తులున్న అమ్మాయి. ప్రవరాఖ్యుడి పెద్దన్నేమో" ననే అనుమానం కూడా వచ్చింది.

"బి.ఎస్‌సి" క్లుప్తంగా జవాబిచ్చింది కావాలని ఎటో చూస్తూ గొంతులో నిరసన చోటుచేసుకుంది.

"ఇంత లేటయ్యిందేం?"

ఈయనకెందుకో ఈ అర్జులన్నీ. తనెందుకు జవాబు చెప్పాలి?

"పోర్షన్ కవర్ చేయటానికి ప్రైవేటుక్లాసు తీసుకున్నారు".

గమ్మున్గా ఊరకుందామనుకున్నా. జవాబు దానిపై అదే నోటినుండి వచ్చినట్లనిపించింది.

మరికొన్ని నిముషాలు మౌనం రాజ్యమేలింది.

"మీరు చాలా అందంగా ఉంటారు"

ఉలిక్కిపడి అతనివేపు చూసింది. అతను తన వేపు చూడటంలేదు. కాని మూసిన అతని పెదవుల వెనుక తుంటరి చిరునవ్వు దాగిఉన్నట్లు అనుమానమేసింది. "అబ్బాయిగారి అసలు రంగు బయటపడుతున్నట్లుందే!" అనుకుంది. ఒకరకంగా అతను విసిరిన పొగడ్త. ఇందాకటి నుండి తను అనుభవించిన మంధనను తేలికపరిచినట్లైంది. మొగాడి మోసానికి ఇది మొదటి ఎత్తేమోననే అనుమానం కూడా కలిగింది.

మారు మాట్లాడకుండా మిన్నకుండిపోయింది.

"మీ నాన్నగారేం చేస్తుంటారు?"— ఈసారి ఆమెవైపు అప్తకాలం చూసి తిరిగీ తమ పనిలో నిమగ్నమైపోయాడు.

ఆమె జవాబివ్వలేదు. తనకేమీ సంబంధం లేనట్లు, ఆ ప్రశ్న అడిగింది తనను కాదన్నట్లు మిన్నకుండిపోయింది.

"మీకు అభ్యంతరమయితే నే నింకేం అడగనులెండి. మీరెందుకో టెన్షన్‌గా ఫీలవుతున్నట్లున్నారు.

"అబ్బే! అదేం లేదండి. నాన్నగారు లేరు. చనిపోయారు" ఎంత ప్రయత్నించినా గొంతు కొద్దిగా గద్గదమైంది. కళ్లలో నీలినీడలు వ్యాపించాయి.

"క్షమించండి. మీకు బాధ కలిగించినట్లున్నాను" ఆమెవైపు ఒకసారి సానుభూతిగా చూస్తూ అన్నాడు.

"అదేంలేదు లెండి" అంటూనే ఒకసారి పమిట చెంగుతో కళ్లు వొత్తుకుంది.

దారిలో ఒక జనరల్ స్టోరు ముందు సడెన్‌గా కారు ఆగింది. "మీకు అభ్యంతరం లేకపోతే, ఒక్క ఫైవ్ మినిట్స్" అన్నాడు కారు దిగుతూ. అభ్యర్థనాపూర్వకంగా. వర్షం ఉధృతం తగ్గినా ఇంకా కురుస్తూనే ఉంది. రోడ్‌మీద ఆటోలు, బస్‌లు తప్ప మనుషులు మెదలటం మానేశారు.

ఆమె మౌనంగానే తల ఊపింది.

అతను తలమీద చెయ్యి గొడుగులా ఎత్తి స్టోర్‌లోకి వెళ్ళాడు. ఆమె తమ సీట్లో ఇబ్బందిగా కదిలింది. రెండు నిముషాలాగి కారు దగ్గరికి వచ్చాడు.

"ప్లీజ్! నాకు ఏ వస్తువు కొనాలో అర్థం కాకుండా ఉంది. ఒక ఫ్రెండ్‌కు ప్రెజెంటేషన్ ఇవ్వాలి. మీరు శ్రమ అనుకోకపోతే ఒకమంచి ప్రెజెంటేషన్ సెలెక్ట్ చేయటానికి సహాయం చేస్తారా?"

ఆమె అతనివైపు అమాయకంగా చూసింది.

"నా కెలా తెలుస్తుంది?" అంది.

"నేనెప్పుడూ ఇలాంటి ప్రెజెంటేషన్స్ కొనలేదు. ఇదే మొదటిసారి. ప్లీజ్. కాదనకండి. హెల్ప్ మి ప్లీజ్"

క్షణకాలం ఏం చెయ్యాలో పాలుపోలేదు. ముక్కూ మొఖం తెలియని వ్యక్తితో కలసి షాపింగ్ చెయ్యటం ఇబ్బందిని కలిగించింది. అంతగా ప్రాధేయపడి అడుగుతుంటే కాదనడం భావ్యం కాదనిపించింది. ఫ్రెండ్ కోసం ఏం బహుమతి కొనాలో తెలియని అమాయక చక్రవర్తిని చూసి ఒకరకంగా జాలి కూడా కలిగింది. ఒక విచిత్రమైన పరిస్థితి. మనిషిని చూడబోతే సంస్కారవంతుడిలా ఉన్నాడు. మాటలలోగానీ, చూపులలోగానీ లేశమాత్రమైనా అనుమానించాల్సిందేమీ కన్పించటం లేదు. బజారు వదిలి షాపులోనికి పోవటానికి తటపటాయించింది.

ఆలోచిస్తూనే పుస్తకాలతో సహా కారుదిగింది.

"పుస్తకాలు అందులోనే ఉండనీయండి. మళ్ళా వస్తాంగదా ఇప్పుడే?" అన్నాడు. మారు మాట్లాడకుండా పుస్తకాలు కారులోనే ఉంచి, క్రిందికి దిగి షాపులోనికి నడిచింది.

షాపులో చాలామందే ఉండటం ఊరట కల్గించింది. తను ఒంటరిగాలేననే ధైర్యం. తన అనుమానానికి తనే సిగ్గుపడింది.

"మీరే చూడండి. ఖరీదును గూర్చి ఆలోచించాల్సిన పనిలేదు" అన్నాడు. ఆమెకు పూర్తి స్వాతంత్ర్యమిస్తూ.

"నాకెలా తెలుస్తుంది మీ స్నేహితుడి అభిరుచులేమిటో?" అంది అమాయకంగా.

"స్నేహితుడు కాదు. స్నేహితురాలు" సరిదిద్దాడతను.

ఏదో అనుమానం మనసులో మెదిలి అతని కళ్ళల్లోకి సూటిగా చూసింది. కానీ తప్పుపట్టాల్సిన ఛాయలేమీ కనిపించలేదు. ఇదంతా మంచితనంతో తనను ముగ్గులోకి లాగటానికిలా తోచింది. కొన్న తర్వాత "అవి మీకోసమే!" అంటాడనిపించింది.

"నేను హృదయపూర్తిగా మిమ్మలను ప్రేమిస్తున్నాను. దయచేసి నా ప్రేమను నిరాకరించకండి" అంటూ చివరకు రోమియోలా ఫోజు పెట్టాడు గదా! ఎప్పుడో తన స్నేహితురాలు పాడిన పాట గుర్తుకొచ్చి తనలో తనే నవ్వుకుంది. "తియతియ్యని మాటలతో, తీస్తారు సుమా గోతులు.... నమ్మవద్దూ!...." నీరజ ఇలాంటి పాటలే తమాషాగా పాడుతుంది.

"మీ గర్ల్‌ఫ్రెండ్‌కు ఎలాంటి అభిరుచులున్నాయి?" 'గర్ల్‌ఫ్రెండ్' అనే మాట అంటుంటే ఎందుకో అపస్వరంగా తోచింది. ఆ పదాన్ని వొత్తి కొద్దిగా వ్యంగ్యంగా పలకాలనిపించింది. కాని మర్యాదగా ఉండదేమోనని ఊరుకుంది.

"జనరలైజ్ చేయండి". గీతకు అర్థం కాలేదు. భ్రుకుటి ముడివేసి అతనివైపు చూసింది.

తనకీ సంభాషణ ఇష్టంలేని దానిలా మొఖం ముడుచుకుని కూర్చుంది. ఒకసారి ఆమెకేసి చూసి తనలో తనే చిరునవ్వు నవ్వుకుంటూ "మీకు సరదా మాటలంటే ఇష్టం లేదులా ఉంది. పోనీండి. మానేద్దాం" అన్నాడు రోడ్డు మీదికి దృష్టి సారిస్తూ.

కారు నేరుగా ఇంటిముందాగింది. వర్షం తగ్గిపోయి జల్లుగా మారింది. గీత కారుదిగి "థ్యాంక్స్" అంటూ వెళ్ళబోతుంటే అన్నాడతను.

"అవసరానికి ఆప్తుడిలా ఆదుకున్న వాడికి, ఈ వాతావరణంలో కనీసం 'టీ' అయినా ఆఫర్ చేయకపోవడం నా దురదృష్టం"

తనకే సిగ్గనిపించింది. అతను అన్నమాటలో విపరీతమేమీ లేదు. అతనివైపు సూటిగా చూసింది. కొద్దిపాటి చిలిపితనం తప్ప మరేమీ పట్టుకోలేకపోయింది. ఆహ్వానించక తప్పలేదు.

తలుపు తాళం వేసి ఉంది.

"మీ వాళ్ళెవరూ లేరా?" అన్నాడు.

"అమ్మ ఉంది. మ్యూజిక్ క్లాస్‌కు వెళ్ళినట్లుంది. రండి" తన దగ్గరున్న తాళం చెవితో తలుపు తెరుస్తూ. అతను ఆమె ననుసరించాడు. కుర్చీ చూపి కూర్చోమంది. పక్కింటికి వెళ్ళి రెండు నిముషాల్లో తిరిగి వచ్చింది. ఆమెతో పాటే ఒక పది సంవత్సరాలలోపు పిల్లాడొచ్చాడు.

రెండు తెలుగు వారపత్రికలను అతని

ముందున్న టీపాయ్ మీదుంచింది.

"నాకు తెలుగు చదవటం రాదు. మాట్లాడటం తప్ప. ఫరవాలేదులెండి. మీ గార్డియన్‌తో మాట్లాడుతుంటాను, మీరు టీ ఇచ్చేదాక" అన్నాడు. అదే చిరునవ్వు... కాని చూపులు ఆమెవైపు లేవు. లిప్తకాలం అతని ఆలోచనలు చదవటానికన్నట్లు అతనివైపు చూసి వంటింట్లోకి నడిచింది.

పది నిముషాల తర్వాత ట్రేలో పొగలు కక్కుతున్న రెండు కప్పుల నిండా టీ తాగి ప్రత్యక్షమైంది. అతను కుర్రవాడితో ఇంగ్లీషులో ఏదో మాట్లాడుతున్నాడు. వాడు వచ్చీరాని ఇంగ్లీషులో జవాబులు చెప్తున్నాడు.

అతనికి ఒక కప్పు అందించి మరో కప్పు తను తీసుకుని కొద్దిగా కుర్చీని దూరంగా జరుపుకుని కూర్చుంది. తన కప్పును టీ పాయ్ మీద పెట్టి ఎదురుగా ఉన్న ఫోటోలకేసి చూస్తున్నాడు.

తీసుకోండి. చల్లారిపోతుంది" అంది.

"నేను ఎక్కువవేడి తాగను. కొద్దిగా చల్లారుతుందనే ఉంచాను" అన్నాడు దృష్టి మార్చకుండా.

"వారు మీ నాన్నగారనుకుంటాను" అన్నాడు గోడకు వేలాడుతున్న పూలమాలవేసిన ఫోటో వంక చూస్తూ.

అవునన్నట్లు తలూపిందామె.

"ఆ ప్రక్కనున్న ఫోటో?" అడిగాడతను.

"మా మామయ్యగారిది" ముక్తసరిగా జవాబు చెప్పింది.

"ఎక్కడుంటారు?"

"ఢిల్లీలోనో ఎక్కడో ఉంటారని అమ్మ చెప్పింది ఏం చేస్తుంటారో కూడా మాకు తెలియదు" అంది.

"అదేమిటి?"

"నేనింతవరకు ఆయనను చూడలేదు. అమ్మ కూడా తన పెళ్ళయిన తర్వాత ఆయనను చూడలేదు. మా మధ్య రాకపోకలు, సంబంధ బాంధవ్యాలు లేవు" అంది నిర్వికారంగా.

"ఎందువల్ల?"

మా అమ్మ కులాంతర వివాహం చేసుకున్నదని మామయ్యకు కోపం. నీ మొఖం చూపించకు" అన్నాడట. అంతే . కట్టుకున్న బట్టలతో ఇల్లువదిలి వచ్చిందిట. అప్పటి నుండి ఒకరి విషయం ఇంకొకరికి తెలీదు." ఆ మాట అంటూంటే ఆమె కళ్ళలో నీలినీడలు వ్యాపించాయి.

"అయామ్ సారీ! అనవసరపు విషయాలు కెలికి మిమ్ములను ఇబ్బంది పెట్టినట్లున్నాను" అన్నాడు సిన్సియర్‌గా సానుభూతి చూపిస్తూ.

"ఇట్స్ ఆల్‌రైట్. లేడీస్‌లో సెంటిమెంటల్ పాలు ఎక్కువగదా!" ఉబికి వస్తున్న కన్నీళ్ళను బలవంతంగా ఆపుకుంటూ చిరునవ్వు నవ్వటానికి ప్రయత్నించింది. "అమ్మ కూడా చాలా సార్లు కళ్ళనీళ్ళు పెట్టుకుంటుంది, నాకు కనబడకుండా" అని జోడించింది.

"ఎందుకు చేసిన పని తప్పని అనుకొంటుందా ఇప్పుడు?" అన్నాడు ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

"సారీ! మీరు ఇంతహర్ట్ అవుతారనుకోలేదు. నా ఉద్దేశం అది కాదు" అన్నాడు టీ కప్పు చేతిలోకి తీసుకుంటా.

లేచి అటు తిరిగి కిటికీ వద్దకు పోయి అతనికి కనిపించకుండా కన్నీళ్ళు తుడుచుకుంది.

టీ తాగి లేచి నిల్చుని "వస్తానండి" అని గుమ్మం దాటాడు. పక్కింటి పిల్లవాణ్ణి చూస్తూ "బై...బై... బాడీగార్డ్" అంటూ చిలిపిగా ఆమె కళ్ళల్లోకి చూశాడు. ఆమెలో ఏ భావమూ ద్యోతకమనలేదు. వర్షం తుంపర తుంపరలుగా రాలుతోంది" ఆమె గుమ్మంలో నిల్చుంది.

కారెక్కి స్టార్టు చేయబోతూ" బైదిబై... నా గర్ల్ ఫ్రెండ్ కోసం కొన్న ప్రెజెంటేషన్స్ రెండూ మీ ఫ్రిజ్ మీదనే ఉంచేశాను" అన్నాడు.

"అరెరే... ఉండండి... తెచ్చి ఇస్తాను" అంటూ కంగారుగా లోపలికి పోబోయింది.

అవసరం లేదులెండి. ఎక్కడికి చేరాలో అక్కడికే చేరాయి. మీకు నా స్నేహం అయిష్టం కాకపోతే వేజ్‌లో ఆ ప్లాస్టిక్ పూలు తీసి స్వచ్ఛమైన ఫ్లవర్స్ పెట్టండి. మరో మారొచ్చినప్పుడు చూసి సంతోషిస్తాను" అన్నాడు వీడని చిరునవ్వుతో.

ఆమెకు జవాబు చెప్పే అవకాశం లేకుండా కారెక్కి తుర్రుమన్నాడు"

● ● ●

గొడుగు మడిచి లోపలికి వస్తూనే అడిగింది శారదమ్మగారు "తడిశావా?" అని.

లేదన్నట్లు అడ్డంగా తల ఊపింది గీత.

కొద్దిసేపు సేద తేర్చుకుందామని కుర్చీలో కూర్చుంటూ చూసింది ఫ్రిజ్ మీదున్న ఫవర్‌వేజ్‌ని.

"ఎక్కడిదీ వేజ్?" అంది గీతద్దేశించి.

గీతకు ఏం జవాబివ్వాలో పాలు బోలెదు. ముక్కూ మొఖం తెలియని అనామకుడెవరితోనో కారెక్కి రావటం ఒకటయితే. అతడిచ్చిన బహామతిని బయట విసిరి పారేయకుండా ఉండటం రెండోది. ఎలా చెప్పాలో ఏమని చెప్పాలో తెలియని తటపటాయిస్తున్నంతలో మళ్ళీ ఆమె అన్నది "రఘు వచ్చాడా?" అని.

ఈసారి విస్మయం చెందటం గీతవంతయింది.

"రఘు ఎవరు?" అంది తల్లికేసి ఆశ్చర్యంగా చూస్తూ.

శారదమ్మ ఒక్క నిముషమాలోచించి "అసలు నీవు వర్షంలో తడవకుండా ఇంటికెలా వచ్చావ్?" అంది.

గీతకిక చెప్పక తప్పింది గాదు. ఏమంటుందోనని ఒక వంక భయపడుతూనే విషయమంతా చెప్పింది, తమ తప్పేంలేదని నిర్ధారిస్తూ.

శారదమ్మ మొఖంలో రంగుమారి ముసిముసి నవ్వులు ముప్పిరిగొన్నాయి. ఆమె ముఖంలో ఇదివరకు లేని జీవకళేదో చోటు చేసుకున్నట్లు అనిపించిందీ గీతకు.

"ఇంతకూ ఆ అబ్బాయి నీకు తెలుసా?" అంది గీత తల్లి ఆనందునికి కారణం అర్థంకాక. కూతురికి రఘు గురించి చెప్తామనుకుంటూ అంది శారద. కానీ కూతురు ఏమయిందో అని సందేహిస్తూ వచ్చింది.

కూతురి ప్రశ్నను విననిదానిలా ఇప్పుడు తన ధోరణిలో తాను చెప్పుకుపోతోంది శారదమ్మ.

రఘు ఏమన్నాడో తెలుసా గీతా! ఇరవై అయిదు సంవత్సరాలకు పూర్వమే ఈ కుల వ్యవస్థను కాదని, ఎన్నుకున్న మార్గంలో మనస్సాక్షిని ఆధారం చేసుకుని, అయిన వాళ్ళందరూ దూరమైనా గొప్ప సాహసం చేశావు అత్తయ్యా! నీవు నడిచిన బాట నిజమైనదేనని చాటే అవకాశం నాకివ్వు. అయిందేదో అయిపోయింది. గత జల సేతుబంధనం అనవసరం నాన్న కూడా మగవాడిననే బింకంతో నిల్చున్నాడే గాని, తనలో తను చాలా కుమిలిపోతున్నాడు అత్తయ్యను కలిసి ఆమెను కూడా ఒకమారు ఢిల్లీకి తీసుకువస్తానంటే, కళ్ళనిండా నీళ్ళు నింపుకుంటూ" వస్తుందంటావా, ఇంత చేసినాక! అంటూ వాపోయాడు.... అనుకుంటాం గానీ ఎక్కడికి పోతాయి ఈ గుండెముడులు...

ఏదో లోకంలో చూస్తూ, వణుకుతున్న పెదాలతో చెంపలమీదుగా కారే కన్నీళ్ళతో తనపాటికి తను మాట్లాడుకుంటున్న రీతిలో సాగిపోయే ఆమెను చూస్తుంటే గీత అవాక్కయి నిల్చుంది. తండ్రి చనిపోయిన తర్వాత ఇన్నాళ్ళకు తల్లి వదనంలో కాంతిరేఖ కనిపించటంతో గీత గుండె ఆవిరైంది.

కన్నీటి భాష మరో కంటి కన్నీటికే తెలిసేమో! అప్రయత్నంగా గీత నేత్రాలు అశ్రుపూరితాలైనాయి. కూతురి జీవితాన్ని ఒంటరిగా ఎలా తీర్చిదిద్దగలనా అనుకున్న శారదకు ఇప్పుడు ఎంతో తృప్తిగా ఉంది. గీత అదృష్టగీతలు మారిపోయాయి.

●



ఏమ్మా మీరింతవరకు ఎక్కడైనా ప్రోగ్రాంలు ఇచ్చారా? అడిగాడు విలేఖరి వీణాలతని.

లేదండీకానీ టీ.వీలో సంతాపసూచకంగా వాయించమని నన్ను రానూపోనూ ఖర్చులతో దగ్గరుండి తీసుకెళ్ళారు అంది వీణవాయించే వీణాలత.

గిరి, హైదరాబాద్